

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 1 మే 2025   8 పేజీలు

కథలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి..

పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో బుధవారం నాడు వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు సమ్మర్ క్యాంపులో ముఖ్య అతిథిగా డీకే చదువుల బాబు బాలల సాహిత్యంలో కథల పాత్ర గురించి, మెలకువల గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన రాసిన దొంగ ఎవరు? ఎలుగు పందెం, విజయ రహస్యం మొదలగు కథలను చెప్పారు. విద్యార్థుల అవగాహన పరీక్షించారు. విద్యార్థులతో కథలు చెప్పించారు. కథలు భావిభారత పౌరులు ఆచరించవలసిన నీతిని, సమస్యలు ఎదుర్కోవడానికి గల యుక్తిని, ఒత్తిడిని జయించగల శక్తిని కలిగిస్తాయని అభిప్రాయపడ్డారు. వసంతపేట మున్సిపల్ హైస్కూల్ ప్రధానోధ్యాయురాలు సుజాతమ్మ విద్యార్థులకు ధ్యానంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

- విశాలాంధ్ర-ప్రొద్దుటూరు

మదనపల్లెలో హీరోయిన్ మెహరీన్ సందడి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె పట్టణంలో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మెడి సిల్వర్ జువెలరీ షాప్‌ను రాజా ది గ్రేట్ సినిమా ఫేమ్, హీరోయిన్ మెహరీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మదనపల్లెకి వచ్చిన మెహరీన్‌ను చూసేందుకు పట్టణ ప్రజలు ఆసక్తిని కనబరిచారు. అక్షయ తృతీయ రోజున జువెలరీ షాప్ ను ప్రారంభించిన మెహరీన్ కాసేపు సందడి చేసి ఇక్కడ ప్రజలను అలరించారు. రిబ్బన్ కటింగ్, జ్యోతి ప్రజ్వలన అనంతరం షాపులోని వివిధ డిజైన్ లలోని నగలను తిలకించారు. 50 వేలకు పైగా డిజైన్లతో ఎమ్మెడిలో వెండి నగలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వీటిని కొనుగోలు చేసి కొత్త దనాన్ని ఆస్వాదించాలని కోరారు. మొదటి రోజు ఈ షాపులో అనేక ఆఫర్లు పెట్టడంతో పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. మొదటిసారి మదనపల్లె కు రావడం ఎంతో సంతోషంగా ఉందని, మదనపల్లె ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని మరవలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకులు రమేష్ ఎమ్మెడి తదితరులు పాల్గొన్నారు.

కేకే కొట్టాలలో యురేనియం సంస్థ 3రోజులుగా డ్రోన్లతో సర్వే

- గ్రామాన్ని విలీనం చేసుకోవడానికే అని గ్రామస్థుల ఊహాగానాలు

విశాలాంధ్ర-వేముల: ఏళ్ల తరబడి యురేనియం సంస్థ నుండి ఇబ్బందులు పడుతున్నటువంటి కేకే కొట్టాల కనంపల్లి గ్రామాలలో సమస్యల పరిష్కారానికి యురేని యం సంస్థ చర్యలు ప్రారంభించిందం టూ గ్రామస్తులు ఊహాగానాలు

2 లో

జోరుగా వడ్డీ దందా..!

ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి..

వడ్డీ వ్యాపారం చేయడానికి ప్రభుత్వ ప్రత్యేక నిబంధనలు విధించింది. వడ్డీ తీసుకునే ప్రజలపై భారం పడకుండా, ఇబ్బందులు కలగకుండా చట్టాల్ని రూపొందించింది. దీని కోసం మనీ ల్యాండింగ్ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ అనుమతి తీసుకుంటేనే వడ్డీ వ్యాపారం చేయొచ్చు. దీని కోసం తహశీల్దార్ కార్యాలయంలో ఫారాలు పూరించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. వడ్డీ ఏడాదికి నిర్ణీత శాతం లోపు మాత్రమే తీసుకోవాలి. ఎన్ని నెలలు వడ్డీ ఇస్తారో దాని ప్రకారం విభజించుకోవాలి. ఏటా లెక్కలు రెవెన్యూ అధికారులు పరిశీలించాలి. దీనికి తోడు ఈ వ్యాపారానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. ఎక్కడా వ్యాపారులు ఈ అనుమతులు తీసుకోవడం లేదని చెప్పడంలో సందేహం లేదు.

జోరుగా చిట్స్ వ్యాపారం..

పట్టణంలో అనధికారిక చిట్స్ వ్యాపారం జోరుగా సాగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రూ.50వేల నుంచి రూ.25లక్షల వరకు వివిధ రకాల చిట్స్ గ్రూపులు అనధికారికంగా నడుస్తున్నట్టు పుకార్లు షికార్లుగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా అనధికారిక చిట్స్ నిర్వహణపై నిషేధం ఉంది. అయినా ఈ వ్యాపారంలో కొందరు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. పలు ప్రాంతాలలో చిట్టీల నిర్వహణ పేరుతో వడ్డీ వ్యాపారులు ఉన్నారు. వీరంతా రూ.5వేల నుంచి రూ.లక్షల దాకా ఇచ్చే వారు. రియల్ వ్యాపారులకు సైతం రూ.కోట్లలో వడ్డీలకు ఇస్తున్నారు. ఇటువంటి వడ్డీ వ్యాపారుల చేతుల్లో సామాన్య, మధ్య తరగతి, చిరుద్యోగులు చిక్కుకుని, వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పడంలో సందేహం లేదు.

పిల్లల చదువులకో.. పెళ్లిళ్ల కోసమో డబ్బులు జమ చేసేందుకు చిట్టీలు వేయడం, చిట్ ఫండ్ కంపెనీల్లో ఫిక్స్ డిపాజిట్లు చేయడం మధ్య తరగతి కుటుంబాల్లో సాధారణమే. ఏ ఊళ్లో చూసినా అనధికారికంగా చిట్టీల లావాదేవీలు నడిపేవాళ్లు ఇబ్బడి ముబ్బడిగా కనిపిస్తుంటారు. ఇంకా చెప్పాలంటే అన్ని చోట్ల ఈ అనధికారికంగా చిట్టీల వ్యాపారం చేస్తూ జీవిస్తున్న వారు అనేక మంది ఉన్నారు. సమాజంలో ఈ చిట్టీల వ్యవస్థ అంతలా పాతుకుపోయింది. నిజానికి ఆర్ బీఐ లేదా సెబీ అనుమతితోనే చిట్ ఫండ్స్ కంపెనీలు ఫిక్స్ డిపాజిట్లు రోజువారి వసూళ్లు చేయాలి. కానీ, ఎలాంటి అనుమతులు లేకుండానే చిట్టిల పేరుతో కొందరు జోరుగా వ్యాపారం చేస్తున్నారు.

- విశాలాంధ్ర-రాజంపేట

- యథేచ్ఛగా ప్రైవేట్ చిట్టీ వ్యాపారం
- రూ.కోట్లల్లో ఆర్థిక లావాదేవీలు
- తుంగలో తొక్కుతున్న నిబంధనలు
- రూ.5 నుంచి 15శాతం వడ్డీ వసూలు
- రోడ్డున పడుతున్న నిరుపేద కుటుంబాలు

2 లో

ఏకపక్షంగా మున్సిపల్ అజెండా ఆమోదం

- వార్డులో అభివృద్ధి పనులు జరగలేదని ప్రశ్నించినా పట్టించుకోని పాలకవర్గం
- కౌన్సిల్ సమావేశంకు ముందే చైర్మన్ గదిలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ల రహస్య మంతనాలు
- ముందుగానే నిర్ణయించుకున్న ప్రకారం అజెండాలోని కొన్ని అంశాలకు మాత్రమే ఆమోదం
- వైఎస్ఆర్సిపి పాలకవర్గం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న టిడిపి కౌన్సిలర్లు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మున్సిపాలిటీలో బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశం ఏకపక్షంగా జరిగింది. 35 వార్డుల్లో కేవలం 12 వార్డుల్లో మాత్రమే కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసి, మిగిలిన వార్డులకు అన్యాయం చేశారంటూ కౌన్సిలర్లు నిలదీసేందుకు ప్రయత్నిస్తే.. అవేమీ పట్టించుకోకుండా తమ పంతమే నెగ్గాలన్నట్లుగా వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు వ్యవహరించారు.

2 లో

జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల పురోగతి భేష్.!

- జిల్లా ఇంచార్జి అధికారి సౌరబ్ గౌర్ - అతిపెద్ద ఇండస్ట్రియల్ క్లస్టర్‌గా కొప్పర్తి ఈఎంసి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు ఆశాజనకంగా, చురుగ్గా సాగుతుండడం హర్షణీయం అని జిల్లా ఇంచార్జి అధికారి (రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ ప్రభుత్వ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ) సౌరబ్ గౌర్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్ లతో కలిసి జిల్లా ఇంచార్జి అధికారి (రాష్ట్ర పౌర సరఫరాల శాఖ.కమీషనర్ ప్రభుత్వ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ) సౌరబ్ గౌర్.. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సంబందిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి అధికారి సౌరబ్ గౌర్ మాట్లాడుతూ.. జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ రానున్న 10 సంవత్సరాల్లో అతిపెద్ద ఇండస్ట్రియల్ క్లస్టర్‌గా అభివృద్ధి చెందుతుందని, అందుకు తగ్గ అన్ని రకాల వనరులు మనకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధానంగా కొప్పర్తి ఇండస్ట్రియల్ క్లస్టర్ లో సిసి కెమెరాలు, ఎలెక్ట్రిక్ స్మార్ట్ మీటర్స్, టెలికాం కేబుల్స్ తోపాటు టెలివిజన్ మాన్యుఫ్యాక్చర్ కంపెనీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన కంపెనీలతో మాట్లాడి డిపిఆర్‌లను కూడా సిద్ధం చేయాలని సంబందిత జిల్లా అధికారులకు సూచించారు. స్టార్ట్ అప్ కడప ఇంప్లిమెంటేషన్‌లో భాగంగా జిల్లా కేంద్రంలో అధునాతన వసతులతో స్టార్ట్ అప్ సెంటర్ (ఎంటర్ ప్రెన్యూర్షిప్ సెంటర్) భవన నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని.. ఈ నిర్మాణం పూర్తయితే.. నూతన పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల నైపుణ్యాలను సమకూర్చి జిల్లా ఆర్థిక పురోగతికి అడుగులు వేయడం జరుగుతోందన్నారు.

2 లో

క్రీడలతో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర – సుండుపల్లె: క్రీడల్లో యువ తరం రాణించాలని, క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసంతో పాటు ఉజ్వల భవి ష్యత్తు ఉంటుందని రాష్ట్ర రవాణా, యువ జన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మేనల్లుడు తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నంరెడ్డి నితిన్ మౌర్య రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రం లోని మిన్నంరెడ్డి కృష్ణారెడ్డి జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో స్వర్గీయ దివంగత నేత మిన్నంరెడ్డి శివారెడ్డి జ్ఞాప కార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను టాస్ వేసి ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు ఓటము లు సర్వ సాధారణమని క్రికెట్‌లో పోటీల ను గెలుపోటములను సమానంగా భావిం చి క్రికెట్‌ను ఆస్వాదించాలని కోరా రు. క్రీడల వలన సమాజంలో గుర్తింపుతో పా టు దేశం తరఫున ప్రాతినిధ్యం వహి ంచే అవకాశం కూడా లభిస్తుందని అ న్నారు. మండల స్థాయిలో ఎంతో నాణ్య మైన క్రీడాకారులు ఉన్నారని అన్నారు. అనంత రం జరిగిన పోటీల్లో సూపర్ కిం గ్స్ జట్టు టాస్ గెలిచి నిర్ణీత 15ఓవర్లకు పది వికె ట్లు కోల్పోయి 170 పరుగులు చేయగా చెరుకు వాండ్లపల్లి జట్టు15 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 139పరుగు లు సాధిం చారు. ఈ కార్యక్రమంలో టిడి పి మాజీ మండల అధ్యక్షుడు శివారెడ్డి, గిరిజన సం ఘ నాయకుడు విశ్వనాథ్ నా యక్, చెన్న ంశెట్టి వెంకటరమణ, రెడ్డయ్య రాజు, నాగేశ్వర, సంఘ సేవకుడు సయ్యద్ అహ్మద్, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, ఆర్గనైజర్లు క్రీడాకారులు పాల్గొన్నారు.

జోరుగా వడ్డి.. దందా.!

మొదటి పేజీ తరువాయి..

సామాన్యుల అవసరాలు వారికి అవకాశాలుగా మారుతున్నాయి. ఎదుటివారి ఆర్థిక ఇబ్బందే వ్యాపారంగా మారుతోంది. వెరసి జిల్లాలో వడ్డీ దందా, ప్రైవేటు చిట్టీ వ్యాపారం మూడు పువ్వులు.. ఆరుకాయలు గా సాగుతున్నాయి. అత్యవసరాల కోసం తీసుకున్న అప్పు మొత్తానికి శక్తికి మించి వడ్డీకడుతూ భౌతికంగా, మానసికంగా, ఆర్థి కంగా కృంగిపోతున్న కుటుంబాలు జిల్లాలో అనేకం ఉన్నాయి. వారపు వడ్డీ, డైలీ ఫైనాన్స్, నెలవారీ వడ్డీలు ఇలా పేరు ఏదైనా సామాన్యుడి నడ్డివిరిచే వడ్డీలతో సామాన్య నిరుపేద కుటుంబాలకు నరకం చూపించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ దందా లకు అనధికార చీటీ పాటలు సైతం తోడ వుతున్నాయి. ఆయా దందాలల్లో కోట్లలో ఆరి క లావాదేవీలు జరుగుతున్నా అధికారికంగా ఎవ్వరూ అడిగే వారు లేరనే ధైర్యంతో దందా రాయుళ్లు ఇష్టానుసారంగా వడ్డీలను వసూలు చేయడం రెండవ కువైట్ గా పిలవబడే రాజంపేట పట్టణంలో సర్వ సాధారణ మైందని చెప్పడంలో సందేహం లేదు. రాజం పేట పట్టణంలో నివసించే వారిలో అత్యధిక శాతం నిరుపేదలు, సామాన్యులు, మధ్య తర గతి వర్గాల ప్రజలే ఉన్నారు. వీరి అవసరాల కోసం వీక్లీ ఫైనాన్స్, నెలవారీ వడ్డీ తదితర పేర్లతో డబ్బులు తీసుకుంటారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రైవేటు వ్యాపారులు రూ 5 నుంచి 15శాతం వడ్డీ వసూలు చేస్తూ సా మాన్యులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రోజు వారిలో రూ.10 వేలు కావాల్సి వస్తే రూ.8 వేలు ఇచ్చి ప్రతి రోజు రూ.100 చొప్పున వంద రోజుల్లో రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అదే రూ.10 వేలు నేరుగా ఇస్తే రోజుకు రూ.120 చొప్పు న 100రోజులు చెల్లించాల్సి ఉంటుంది. అదే విధంగా నెలవారీ వడ్డీల పేరుతో సామాన్యు లను, నిరుపేదలను దోపిడీ చేస్తున్న వారు ఇటీవల కాలంలో రోజు రోజుకు పెరుగుతు న్నారు. కొందరు బడా వ్యాపారులు సైతం త మ సహచర వ్యాపారులకు రూ. లక్షకు రూ. 300 చొప్పున ఉదయం ఇచ్చి సాయంత్రాని కి వసూలు చేస్తున్నట్లు ప్రచారం ఉంది. ఇది లా ఉండగా అప్పు వసూలు చేసే సమయం లో కొందరు దురుసుగా, అభ్యంతరకరంగా వ్యవహరిస్తున్న సందర్భాలు కూడా అనేకం ఉన్నాయని చెప్పడంలో సందేహం లేదు.

నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ సహాయనిధులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మైదుకూరు నియోజకవర్గంలోని 5మండలాలలో సుమారు 50మందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ నిధులను, మంజూరు చెక్కులను పంపిణీ చేశారు మొత్తం నిధులు 65,69,820 అమౌంట్ చెక్కులను మైదుకూరు శాసనసభ్యు లు, పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అందులో భాగంగానే బ్రహ్మం గారిమఠం మండలం, రేకలకుంట పంచా యతీ డి అగ్రహారం గ్రామానికి చెందిన వెంక టరెడ్డి, సీఎం సహాయ రిలీఫ్ నిధులను 1,92 మల్లెపల్లె పంచాయతీ చెందిన మల్లెల సుబ్బ రాజు, 1,42రూపాయలను చెక్కులను అంద జేశారు పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వంలోని సీఎం రిలీఫ్ నిధులను నియోజకవర్గానికి ప్రతి మండలానికి అందించడంలో అందించడంలో ముఖ్య మం త్రి ప్రత్యేకత చూపించారని వారికి మైదుకూరు నియోజకవర్గం ప్రజలు తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు ఆయన తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష విజయవంతం

విశాలాంధ్ర-రాయచోటి: పాలిటెక్నిక్ ప్రవేశ ప రీక్ష ఏపీ పోలిసెట్-2025 బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగింది. అన్నమయ్య జిల్లాలో ఈ పరీక్ష ఏర్పాట్లపై డిఆర్ఓ కె.మధుసూధన్ రా వు, 25వ తేదీ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఆ సమావేశానికి రెవెన్యూ, పోలీస్, ఎ డ్యుకేషన్, హెల్త్, ఎలక్ట్రిసిటీ, ట్రాన్స్పోర్ట్, లేబర్, మున్సిపాలిటీ మొదలగు డిపార్ట్మెంట్స్ పాల్గొన్నా యి. రాయచోటి, రాజంపేట, మదనపల్లి, కలి కిరిలకు చెందినటు వంటి తహాశిల్దర్లు, మున్సి పల్ కమిషనర్లు పాల్గొన్నారు. డీఆర్ఓ మధు సూధన్ రావు సూచనల మేరకు ఏపీ పాలీసెట్ 2025 పరీక్షను అందరూ తమ విధులను సక్రమంగా నిర్వహించారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 11పరీక్షా కేంద్రాలలో 3981 మం ది విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారు. వారిలో బాలురు 2376, బాలికలు 1605 వున్నారు. సజావుగా జరపడానికి సహకరిం చిన సంబంధిత జిల్లా అధికారులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల పురోగతి భేష్.!

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర సాధనలో భా గంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న అభి వృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రధా నంగా జిల్లా ముఖచిత్రంతో పాటు స్వర్ణాంధ్ర ఏ2047, డిఆర్డీఏ, ఎంజిఎన్ఆర్ఈజీఎస్, డ్వామా- పీఎంకేఎస్ వై 2.0, ఎపిఐఐసి, జిల్లా పరిశ్రమల కేంద్రం, వ్యవసాయం, ఉద్యాన.పంటల సాగు తదితర అనుబంధ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, ప్రాథమిక రంగాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన మహాభారత యజ్ఞం

విశాలాంధ్ర-సుండుపలె: వీరపల్లె మండలం లోని మట్లి గ్రామపంచాయతీలో తోగటపల్లి వద్ద మాండవ్య మది ఒడ్డున ఏప్రిల్ 18 వ తేదీ నుండి ఏప్రిల్ 30 వరకు ఘనంగా ప్రారంభమైన మహాభారత యజ్ఞం నేటితో ముగిసింది. ప్రతి రోజు మధ్యాహ్నం హరిదా సు సీతామాలక్ష్మి హరికథ ను రాత్రి మహా భారత నాటకాలతోనూ భక్తులను ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల ప్రత్యయత్ను హాజరై మహాభారత యజ్ఞాన్ని తొలగించారు.ఆఖరి రోజు బుధవారం దుర్యో ధన వధ నాటకం ప్రజలను ఎంతగానో ఆక ట్టుకునింది.దుర్యోధన సంహారం యుద్ధ నాట కం ప్రజలను ఎంతగానో ఆకట్టుకునుంది. ద్రౌపతి దేవి అగ్నిగుండ ప్రవేశం నిర్వహిం చారు అనంతరం రాత్రి చెక్కభజనలు, శ్రీరా ముని కళ్యాణం హరికథ విభక్తులు ఎంత గానో అలరించింది.ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు మహాభారత కమిటీ నిర్వాహకులు దగ్గరుండి నిర్వహించడం జరిగింది.ఈ మహాభారతం రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్ వీరబల్లి ఎస్ఐ మోహన్ నాయక్ లు బందోబస్తు ఏర్పాటు చేసారు.

పర్యాటకులపై పెహల్గామ్ ఉగ్రదాడి పిరికిపంద చర్య

- **పాకిస్తాన్ నీచ బుద్ధి మానుకోవాలి**
- **జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి**

విశాలాంధ్ర-జమ్మలమడుగు: కాశ్మీర్ లోని పెహల్గాం ప్రాంతంలో సంతోషం కోసం వి హార యాత్రకు వచ్చిన పర్యాటకుల పై పాకి స్తాన్ ఉగ్రవాదులు దొంగ చాటుగా వచ్చి అ మానుషంగా దాడి చేసి 28మందిని చంప డం పిరికిపంద చర్య అని జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా షాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలోని తాడిపత్రి రోడ్డు లో వైయస్సార్ పార్టీ మైనార్టీ రాష్ట్ర అధికార జాయింట్ సెక్రెటరీ, 1వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లా జానీ ఆధ్వర్యంలో పాకిస్థానీ ఉగ్రవాదులు ఫెయిల్గా మ్‌లో పర్యాటకులను అతి దారునంగా చంపి న విషయంపై ఖండిస్తూ పాకిస్తాన్ డౌన్డౌన్ అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జామీయా మసీదు పీఠాధిపతి మాట్లాడుతూ భారతదేశంలో హిం దూ ముస్లిం భాయి భాయి అంటూ సోదర భావంతో ఎలాంటి విద్వేషాలు లేకుండా జీవిస్తున్నారని, అలాంటి భారతదేశంలో పాకి స్తానీ ఉగ్రవాదులు దొంగచాటుగా వచ్చి ఒక్క సారిగా అమాయక ప్రజల పై దాడి చేసి చం పడం ఎంతో నీచమైన చర్య అని అన్నారు. అనంతరం ముల్లా జానీ మాట్లాడుతూ ఎప్ప టికీ భారత దేశంలో పుట్టిన ముస్లింలు ఇక్కడే పుట్టారని ఇక్కడే చస్తారని, దేశం కోసం పో రాటం చేయవలసి వస్తే ఎప్పటికైనా భారత దేశంలోని ముస్లింలు ముందు వరుసలో ఉం టారని తెలిపారు. పాకిస్తాన్ నీచులు చేసిన పిరికి పందచర్య ఖండిస్తున్నామని, భవిష్యత్తు లో ఇలాంటి పనులు చేస్తే చెప్పుతో కొట్టినట్టు బుద్ధి చెబుతామని తెలిపారు. అనంతరం పా కిస్తాన్ డౌన్‌డౌన్, హిందూ ముస్లిం భాయ్ భా య్ అంటూ నినాదాలు చేస్తూ పాకిస్తాన్ పే రుపై పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఈ కార్య క్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేకే కొట్టాలలో యురేనియం సంస్థ 3రోజులుగా డ్రోన్లతో సర్వే

మొదటి పేజీ తరువాయి.. వ్యక్తం చేస్తున్నారు. యురేనియం సంస్థ వారు డ్రోన్‌ల సహాయంతో కేకే కొటాల కనంపల్లి గ్రామాల లో సర్వే నిర్వ హిస్తున్నారు అయితే ఈ సర్వే ఎందుకు నిర్వ హిస్తున్నారు అనేది క్షుణ్ణంగా తెలియకపోయినా కేకే కొట్టాల గ్రామస్తులు మాత్రం 3000 ఎకరాల వరకు యురేనియం సంస్థ కొనుగోలు చేసి పరిహారం ఇవ్వనున్నట్లు ఊహాగానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే జరిగితే కేకే కొట్టాల గ్రామస్తులు కణం పల్లె గ్రామస్తులు ఇన్నాళ్లు పడిన కష్టాలు నుండివిముక్తి కలుగుతుందని భావిస్తున్నారు యురేనియం సంస్థ ఏర్పడిన ప్పుడు నుండి కణంపల్లి కేకే కొట్టాల మబ్బు చింతల పల్లె యురేనియంపరిసర ప్రాంత ప్రజలు అనేకఇబ్బందులకు గురయ్యారు ముఖ్యంగా కేకే కొట్టాల గ్రామస్తులు సమీపంలో ఉన్నటువంటి టైలింగ్ పాండ్ వల్ల తీవ్ర నష్టాలను కష్టాలను ఎదుర్కొన్నారు వారి సమస్యలను పరిష్కరించాలంటూ ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తున్న ఫలితం ఏమాత్రం కలగలేదు సాక్షాత్తు యురేనియం పూర్వపు సిఎండీ హన్సారీ స్వయం గా పర్యట చేసిన కుడా ఫలితం లేదు అయితే ప్రస్తుతం యురేనియం సంస్థ నిర్వహిస్తున్న సర్వేతో వారు తమ గ్రామాలను యురేనియం సంస్థ తీసుకుంటుందని భావిస్తున్నారు అయితే కంపెనీ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడ లేదు ఈ సర్వే ఎందుకు చేస్తున్నారు ఏమి అనే విషయం స్థానికులకు తెలియదు యురేనియంసంస్థ వారు వారికి తెలియజేయలేదు అయితే గ్రామస్తులు మాత్రం తమ గ్రామాలను సంస్థ తీసుకునేందుకే ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారుఅయితే ఈ సర్వే ఎందుకు నిర్వహిస్తున్నారు అనేది యురేనియం సంస్థ వారు తెలపాల్సి ఉన్నది.

ఏకపక్షంగా మున్సిపల్ అజెండా ఆమోదం

మొదటి పేజీ తరువాయి..

మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి అధ్యక్షతన రూపొందించిన కౌన్సిల్ ప్రత్యేక, అత్యవసర సమావేశాలకు సంబంధించిన రెండు అజెండాల్లోనూ తమకు అనుకూలమైన వాటికే ఆమోదం తెలుపుతున్నామని, మిగిలిన వాటిని తిరస్కరిస్తున్నామంటూ వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు ప్రకటించారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు చైర్మన్ మనూజా రెడ్డి గదిలో సమావేశమై రహస్య మంతనాలు జరిపారు. గదిలో నిర్ణయించుకున్న విధంగానే సమావేశంలో వ్యవహరించారు. అయితే ఇది అన్యాయమని, మా వార్డుల్లో ప్రజలు పన్నులు కట్టడం లేదా.... అభివృద్ధి పనులు ఎందుకు అడ్డుకుంటున్నారంటూ టిడిపి కౌన్సిలర్ తులసి రామకృష్ణ, గాంధీ, ఎస్.కరీముల్లాలు ప్రశ్నిస్తు న్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా చైర్ పర్సన్ తో సహా వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు సమా వేశం నుంచి వెళ్లిపోయారు. కౌన్సిల్ సమావే శంలో వైయస్ఆర్సీపీ పాలకవర్గం తీరుపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు కుళ్ళిన గుడ్లు పంపిణీ

- అసహనం వ్యక్తం చేస్తున్న బాలింతలు

విశాలాంధ్ర-రాజంపేట: బాలింతలకు, గర్భిణ లకు పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణీలతో పాటు చిన్నపిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేస్తుంది. అందులో బాగానే రాజంపేట పట్టణ కేంద్రంలోని బలిజ పల్లిలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రంలో హరిజనవాడకు చెందిన ఓ బాలింతరాలకు రెండు నెలలకు కలిపి ఒకేసారి మంగళవారం గుడ్లు, చిక్కీలు వీటితోపాటు మరికొన్ని ఇచ్చి నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే అంగ న్వాడి కేంద్రంలో ఇచ్చిన గుడ్లను ఉడికించిన తర్వాత పొట్టు తీయడంతో అందులో కొన్ని గుడ్లు కుళ్లి పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని కుటుంబ సభ్యుల ద్వారా మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చూడకుండా ఆమ్లెట్ వేసి తినింటే అనారోగ్యం పాలు అయ్యేవారమని తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని అంగన్వాడి కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీలకు, చిన్నపి ల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యతమైన పౌష్టికాహారాన్ని పంపిణీ చేయాలని కోరుతున్నారు.

వయో వృద్ధులకు కూటమి సర్కార్ వెసులుబాటు

- డిజిటల్ రూపంలో గుర్తింపు కార్డులు
- జారీ చేయనున్న సచివాలయాలు

విశాలాంధ్ర-పులివెందుల: వయోవృద్ధులకు కూటమి సర్కార్ పలు రకాల సేవలపై వెసులుబాటు కల్పిస్తోంది. ఏపీలోని కూటమి ప్రభుత్వం వయోవృద్ధుల కోసం సీనియర్ సిటిజన్ కార్డులను డిజిటల్ రూపంలో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందిస్తోంది. 60ఏళ్లు నిండిన పురుషులు, 58ఏళ్లు నిండిన మహిళలు ఈ కార్డు పొందడానికి అర్హులు. కార్డుపై బ్లడ్ గ్రూప్, అత్యవసర సంప్రదింపు నంబర్లు ఉంటాయి. పాస్పోర్ట్ ఫోటో, ఆధార్, బ్యాంకు ఖాతా, కుల ధ్రువపత్రంతో రూ.40 చెల్లించి సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కార్డుతో ప్రభుత్వ పథకాల్లో రాయితీలు, రవాణా సౌకర్యాలు, బ్యాంకింగ్ ప్రయోజనాలు పొందవచ్చు. వయోవృద్ధుల గౌరవాన్ని కాపాడేందుకు.. వారికి అనేక సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేసింది. రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సీనియర్ సిటిజన్ కార్డులను డిజిటల్ రూపంలో అందించే సేవలను ప్రారంభించింది. ఈ గుర్తింపు కార్డు 60 ఏళ్లు నిండిన పురుషుల కు.. 58ఏళ్లు నిండిన మహిళలకు జారీ చేయబడుతుంది. ఈ కార్డును ఉపయోగించి వృద్ధులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో అనేక రకాల సేవలను సులభంగా పొందవచ్చు. ఈ సీనియర్ సిటిజన్ కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదు, ఇది అనేక ముఖ్యమైన సమాచారాలను కలిగి ఉంటుంది. కార్డుపై లబ్ధిదారుల బ్లడ్ గ్రూప్, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లను ప్రత్యేకంగా పొందుపరుస్తారు. ఏదైనా ఆరోగ్యపంమైన అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఈ వివరాలు తక్షణ సహాయం అందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు చెబుతున్నారు. ఈ కార్డును పొందడం చాలా సులభం. అర్హులైన వృద్ధులు తమ పాస్పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, కుల ధ్రువపత్రం వంటి అవసరమైన సమాచారంతో గ్రామ లేదా వార్డు సచివాలయాన్ని సంప్రదించాలి. నామమాత్రపు రుసుము కేవలం రూ.40 చెల్లించాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయబడిన మొబైల్ ఫోన్ను వెంట తీసుకెళ్లడం తప్పనిసరి. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే, కార్డు జారీ ప్రక్రియ కేవలం పది నిమిషాల్లోనే పూర్తవుతుంది. సీనియర్ సిటిజన్ కార్డు వయోవృద్ధులకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో రాయితీలను పొందడానికి ఇది ఒక ముఖ్యమైన గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుంది. తరచూ ఇతర గుర్తింపు కార్డులను వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. వృద్ధాశ్రమాల్లో సేవలు పొందడానికి ఈ కార్డు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఆర్టీసీ బస్సుల్లో 25 శాతం రాయితీ.. రైళ్లలో దిగువ బెర్త్ ను పొందడానికి ఇది ఉపయోగపడుతుంది. బ్యాంకింగ్, పోస్టాఫీసుల్లో డిపాజిట్లపై సాధారణ వడ్డీ రేట్ల కంటే ఎక్కువ వడ్డీని పొందవచ్చు. కోర్టు కేసుల విచారణ తేదీల కేటాయింపు, పన్ను మినహాయింపు వంటి విషయాల్లో కూడా ఈ కార్డు ఉపయోగపడుతుంది. ఈ విధంగా.. సీనియర్ సిటిజన్ కార్డు వృద్ధుల జీవితాన్ని సులభతరం చేయడానికి .. వారికి గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడుతుంది.

నీటి సమస్యను పరిష్కరించిన అధికారులు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆయనకు వీధిలో నీటి సమస్య ఉందని కూటమి నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి, టిడిపి మండల నాయకుడు శివరాం నాయుడు, ఈవోపీఆర్డి సురేష్ బాబు, పంచాయతీ సెక్రెటరీ రామ్మోహన్ పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో హెూమ్ నూతన భవన ప్రారంభం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: మే 1వ తేదీన రాయచోటి యన్‌జిజివో హెూమ్ నూతన భవన ప్రారంభోత్సవంనకు ముఖ్యఅతిధిగా మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఏపీ యన్‌జిజివో అధ్యక్షులు కామ్రేడ్ కేవీ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ.విద్యా సాగర్ వస్తున్నారు. వారి చేతుల మీదుగా ప్రారంభిస్తారని ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, తాలూకా అధ్యక్షులు డి.వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ ర్యాలీ ఉదయం10 గంటలకు కాలేజీ గ్రౌండ్ నుండి నేతాజీ సర్కిల్ మీదుగా బస్టాండ్ యన్‌జివో హెూమ్ వరకు జరుగుతుంది రాయచోటిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, పెన్సినర్లు అందరూ పాల్గొన్ని ర్యాలీ, హెూమ్‌లో మీటింగ్ విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, రాయచోటి కార్యదర్శి శ్రీనివాసులు, సహా అధ్యక్షులు మహాదేవ, కోశాధికారి బి.దేవేంద్ర, ఉపాధ్యక్షులు రవి శంకర్, హరి ప్రసాద్, జాయింట్ సెక్రటరీ శివారెడ్డి,రఘు పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

విశాలాంధ్ర-రాజంపేట: ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని రోడ్లు, భవనాల శాఖ ఈఈ సహదేవ్ రెడ్డి అన్నారు. ఆ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన గాజుల లక్ష్మీదేవిని ఈఈ సహదేవ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది బుధవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ సభలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహదేవ రెడ్డి మాట్లాడుతూ తమ శాఖలో సుమారు 34 ఏళ్లపాటు సభార్డినేట్‌గా సేవలందించి అలాంటి కలంకం లేకుండా పదవీ విరమణ పొందిన గాజుల లక్ష్మీదేవి మిగిలిన సిబ్బందికి ఆదర్శప్రాయమని కొనియాడారు. విశ్రాంత ఉద్యోగిగా ఆమె సంపూర్ణ జీవితం ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవించాలని ఆకాంక్షించారు. తెలుగు పండితులు, కవి గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ నిరాడంబరత, కలుపుగోలు వ్యక్తిత్వంతో గాజుల లక్ష్మీదేవి తన 34 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. అనంతరం పదవీ విరమణ మహెూత్సవానికి విచ్చేసిన అతిధులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాల శాఖ కార్యాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహాభారత యజ్ఞాన్ని ప్రారంభించిన మంత్రి సోదరుడు

విశాలాంధ్ర-రామాపురం: మండల కేంద్రం లోనీ తలపెట్టిన మహాభారత యజ్ఞంని గురు వారం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు నియోజకవర్గం తెలుగుదేశం నాయకుడు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పూజలు నిర్వహించి మహా భారతం యజ్ఞాన్ని ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నాయని ఉష్ణోగ్రతను దృష్టిలో ఉంచుకుని ఇక్కడికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి నీటి సమస్య వడ దెబ్బ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాత్రింబవళ్లు జరుగుతున్నటువంటి కార్యక్రమం మహిళలు యువతులు ఎక్కువగా వస్తుంటారని శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం రాకుండా చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని ఆయన కోరారు. మహాభారత యజ్ఞం జరుపు ప్రాంతాలలో వర్షాలు సమృద్ధిగా కురిసే పంటలు బాగా పండి ఆ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని ఇలాంటి కార్యక్రమం వల్ల వర్షాలు బాగా కురిసి పంటలు పండి ప్రజలు రైతులు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేందర్ రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, పప్పిరెడ్డి హరినాథ్‌రెడ్డి, సహదేవరెడ్డి, రామకృష్ణగౌడ్, రమేష్‌రెడ్డి భవనం రెడ్డి, అన్నయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని మెప్మా కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది పులివెందులలోని ఆదిత్య బిర్లా కంపెనీ వారు ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు మాట్లాడుతూ ఈ జాబ్‌మేళా ప్రత్యేకించి మహిళల కోసమే ఏర్పాటు చేశారని దీనిని అర్హులైన మహిళలందరూ సద్వినియోగపరచుకోవాలన్నారు. ఆదిత్య బిర్లా కంపెనీ ఆధ్వర్యంలో టైలరింగ్‌కు సంబంధించిన జాబ్ మేళాను ఏర్పాటు చేశారన్నారు ఈ జాబ్ మేళాలో నిరక్షరాస్యులతో పాటు ఐదవ తరగతి నుంచి డిగ్రీ చదివిన మహిళలు కూడా పాల్గొని వారి వారి అర్హతలను బట్టి ఉపాధిని పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో 185మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 150మంది సెలెక్ట్ అయ్యారు ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు హరి, ప్రసాద్, రామాంజనేయులు, నాగలక్ష్మి ఆదిత్య బిర్లా కంపెనీ ప్రతినిధులు జయకుమార్ ప్రభాకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ గారూ.. దేశ భక్తి పాఠాలు నేర్చుకోవాల్సిన దుస్థితి కాంగ్రెస్‌కు లేదు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: పాకిస్థాన్‌పై ప్రేమ వుంటే కాంగ్రెస్ నాయకులు పాకిస్థాన్ వెళ్లి పోవచ్చు అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదం, అవివేకమని బిజెపి పుట్టక ముందే, జనసేన పుట్టక ముందే,పవన్ కళ్యాణ్ పుట్టక ముందే 1948 లోనే నెహ్రూ ప్రధాన మంత్రి గా కాంగ్రెస్ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ తో మొదటి సారి యుద్ధం చేసి గెలిచిందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లిలో బుధవారం ఆయన మాట్లాడుతూ 1965 లోనే బిజెపి పుట్టక ముందే, జనసేన పుట్టక ముందే ,పవన్ పుట్టక ముందే లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానిగా కాంగ్రెస్ నేతృత్వం లో భారత ప్రభుత్వం పాకిస్థాన్ తో రెండవ సారి యుద్ధం చేసి గెలిచిందన్నారు. 1971 లో బిజెపి పుట్టక ముందే, జనసేన పుట్టక ముందే,పవన్ 3 నెలల పసిబిడ్డగా వున్నప్పుడే ఉక్కు మనిషి ఇందిరమ్మ ప్రధానిగా కాంగ్రెస్ నేతృత్వం లోని భారత ప్రభుత్వం మూడవ సారి పాకిస్థాన్ తో యుద్ధం చేసి గెలిచి, పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేసిందన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ముగ్గురు కాంగ్రెస్ అగ్ర నాయకులు 1948 లో మహాత్మా గాంధీ, 1984లో ఇందిరా గాంధీ,1991 లో రాజీవ్ గాంధీ ఆత్మ బలిదానం చేశారని తెలిపారు. అటువంటి కాంగ్రెస్ పార్టీ పవన్ కళ్యాణ్ వద్ద దేశ భక్తి పాఠాలు నేర్చుకోవల్సిన దుస్థితిలో లేదన్నారు. ఆంజనేయుని ముందు పిల్ల కోతి కుప్పి గంతులు వేసినట్లుందని దేశం తర్వాతే పార్టీలు, మతాలు. దేశం కోసం అంతా ఏకమై నిలవాలన్నారు. దేశం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను అందరూ సమర్థించాలి అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే జైపూర్ లో 28 వ తేదీన బహిరంగ సభలో చెప్పారన్నారు. ఉగ్రవాదాన్ని సమైక్యంగా ఎదుర్కోవాలి. కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకున్నా మద్ధతిస్తామని. భారతీయులందరూ ఏకం కావాలన్నారు. సమాజాన్ని విభజించడమే పహల్గం దాడి లక్ష్యం అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ అన్నారని తెలిపారు. ఇవేమీ తెలుసుకోకుండా పవన్ కాంగ్రెస్‌పై అవాకులు చవాకులు పేలడం శోచనీయమన్నారు. పవన్ కు నిజంగా దేశ భక్తి వుంటే ఏప్రిల్ 23 న జరిగిన అఖిల పక్ష సమావేశానికి ఎందుకు రాలేదో ప్రధాని మోడీని ప్రశ్నించాలన్నారు. ఉగ్రవాద దాడి జరిగి 8 రోజులైనా ఒక్క ఉగ్రవాదిని కూడా ఎందుకు పట్టుకోలేదో మోడీని ప్రశ్నించాలి అంతే తప్ప కాంగ్రెస్ పై అవాకులు, చవాకులు పేలవద్దని పవన్ కళ్యాణ్ కు తులసిరెడ్డి సూచించారు.

మండలంలో అంటరానితనాన్ని రూపుమాపుదాం

విశాలాంధ్ర-రామాపురం: మండలంలో అంటరానితనాన్ని లేకుండా చేస్తామని డిప్యూటీ తాసిల్దార్ కృపావతి అన్నారు మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీ అడపాల మాల పల్లిలో గురువారం పౌర హక్కుల దినోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా కులవిక్షతకు గురి అవుతున్నారా అగ్రకులాల వారు మీ పట్ల వివక్షత చూపుతుంటే ధైర్యంగా వచ్చి అధికారుల దృష్టికి గ్రామసభ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి నెల చివరి వారంలో మండలంలో దళిత గ్రామాలలో పౌర హక్కుల సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలో ఎక్కడైనా వివక్షతకు గురవుతున్నట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండలంలో పౌర హక్కులకు భంగం వాటిల్లకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివక్షతకు గురవుతున్న వారి పక్షాన ప్రభుత్వం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ఐ సమత్ ఖాన్ వీఆర్వోలు వెంకటసుబ్బయ్య రాధిక తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మైనార్టీ వెల్ఫేర్ నూతన అధికారిని కలిసిన పాస్టర్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: స్థానిక కలెక్టరేట్లో ఉన్న జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి హిదియాతూల్ల పదవి బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా బుధవారం ఏపి పిఎఫ్ పాస్టర్లు ప్రత్యేకంగా కలిశారు ఈ సందర్భంగా ఏపి పాస్టర్స్ ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు రెవడా మల్లెం విజయ భాస్కర్ ఏపీపీఎఫ్ గౌరవ సలహా దారులు బిషప్ కె శామ్యూల్ బాబు, కడప జిల్లా కార్యదర్శి. ఎం శామ్యూ ల్, నగర అధ్యక్షులు. పాస్టర్ సుధీర్ కుమార్, నగర కార్యదర్శి. కె డేవిడ్ రాజ్. నగర జాయింట్ సెక్రెటరీ. పాస్టర్ అమర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లెం విజయ భాస్కర్ మాట్లాడుతూ మ్యారేజ్ లైసెన్స్ రెన్యువల్ నూతన చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం, చర్చి పర్మిషన్, గౌరవేతనం రాని వారి విషయం క్రైస్తవ పాస్టర్ల ఇబ్బందులను గురించి డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ వారికి విన్నవించారు. తప్పకుండా ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మీకు అన్ని విధాల సహాయ పడతాను అని మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ హామీ ఇచ్చారు.

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

● ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్: రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గతంలో 12 నెలలుగా ఉన్న పెండింగ్ వేతనాలు విడుదల చేయకపోవడం వల్ల వారి కుటుంబాలు పుటగడవక అగమ్యగోచరంగా ఉన్నాయని తక్షణమే 12నెలల వేతనాలు విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ యూనియన్ జిల్లా కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు సునీల్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ నాగసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో 14,000 మంది పని చేసే ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు 12 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు నెలలు వేతనాలు రాకుంటేనే కూటగడవడం ప్రస్తుత పరిస్థితుల్లో ఇబ్బందిగా ఉండని ఇన్ని నెలలు పెండింగ్లో ఉంచడం వల్ల మహిళ ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు... పెండింగ్ వేతనాలు విడుదల చేయకపోతే ఆర్‌వైఎస్ఎస్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షకు సిద్ధమని వారు అన్నారు. 10 సంవత్సరాలనుండి గౌరవ వేతనం తో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమస్యల పరిష్కారం కోసం తక్షణమే కృషి చేయాలని, మహిళా కార్మికులకు పనిగంటల విధానం అమలు చేయాలని వేతనాలు విడుదల చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు.. పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పిఏఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని వారు కోరారు.. త్వరలో వేతనాలు విడుదల కానీ పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకి పిలుపు ఇస్తామని ఆందోళన కి సిద్ధమవుతామన్నారు. కడప జిల్లా నూతన సమితి ఎన్నిక.. ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ కడప జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా నాగసుబ్బారెడ్డి అధ్యక్షులుగా మాదవి, వర్కింగ్ ప్రెసిడెంట్ యామిని లత, ఉపాధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి, నరజహాన్, జనార్దన్, ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్, డిప్యూటీ జెనరల్ సెక్రెటరీ చంద్రమ్మ, సహాయ కార్యదర్శిలు ఈశ్వరమ్మ, కాశీ నారాయణ, ప్రసాద్ రెడ్డి ట్రెజరర్ శ్రీనివాసులు, సలహాదారులు మస్తాన్ రెడ్డి, వెంకటేష్ తదితరులను ఎన్నుకున్నారు.

మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ ఏర్పాటు

విశాలాంధ్ర-రాజంపేట: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బుధవారం పట్టణ పరిధిలోని అన్నా క్యాంటీన్ వద్ద అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులు రిబ్బన్ కట్ చేసి అర్బన్ మార్కెట్ ను ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు స్వయంగా తయారు చేసిన పలు రకాల వస్తువులు, ఆహార పదార్థాలు ప్రదర్శనగా ఉంచడం జరిగిందని తెలిపారు. మహిళలు స్వయంగా తయారు చేసిన వస్తువులను ఆయన కొనుగోలు చేసి వారిని అభినందించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ మహిళలు పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారాలు చేసుకుంటూ స్వయం శక్తితో ఎదగాలని సూచించారు. మహిళలు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెప్మా లోని పొదుపు సంఘాల మహిళలకు పూర్తి సహకారాన్ని అందజేస్తున్నదని వివరించారు. తక్కువ ధరలకే నాణ్యమైన దబ్బులు ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రమౌళి, ఎం. వెంకటేశ్వర్లు, మెప్మా సి.ఎం.ఓ.డి అయవారయ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏ. వెంకట కళ్యాణ్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు టీ.సాయి సుశీల, బి.వరలక్ష్మి, ఆత్మీయులు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-ముద్దనూరు: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 1986 -1991 సంవత్సరంలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు, చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్ఛాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలకు 50కుర్చీలు, రూ. 25వేల నగదు పూర్వపు విద్యార్థులు వితరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, ప్రసాదు, రమాదేవి, శివప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

బసవ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని ఉలపాడు పంచాయతీ గంపన పల్లి గ్రామంలో బుధవారం సద్గురు బసవ 891వజయంతి వేడుకలు నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా వైసీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డి వీరే గౌడ్ మాట్లాడుతూ సద్గురు బసవయ్య అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.

పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ పూల లక్ష్మీనరసయ్య

విశాలాంధ్ర-సుండుపల్లె: అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన సుండుపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, పూల లక్ష్మీనరసయ్యకు రాయచోటి రూరల్ సిఐ వరప్రసాద్ సుండుపల్లె ఎస్సై ముత్యాల శ్రీనివాసులు పోలీస్ సిబ్బందితోపాటు మండల నాయకులు శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ వరప్రసాద్ మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నరసయ్య పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ సుమారు 38 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాల శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ వరలక్ష్మికి ఘన సన్మానం

● ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-సుండుపల్లె: వీరబల్లి ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వరలక్ష్మి బుధవారం పదవీ విరమణ సందర్భంగా ఆమె కు మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని విశ్రాంత జీవితాన్ని హాయిగా గడపాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగిగా 34 సంవత్సరాలు తన సర్వీసును ప్రజలకు సేవ చేశారని, అదేవిధంగా తన విధుల నిర్వహణలో ఎన్నో ఆటంకాలు ఎదుర్కొని, అందరితో మంచిగా ఉంటూ చెడ్డ పేరు తెచ్చుకోకుండా తన సర్వీసును పూర్తి చేసుకున్నందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం సిబ్బందితో ఆయన వరలక్ష్మికి ఘనంగా సన్మానించారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల డెవలప్మెంట్ అధికారిని నూర్జహాన్, జడ్పిటిసి మెంబర్ శివరాం గౌడ్, బాలికల కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ శంకరయ్య, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో దాగుడుమూతలు ఆడుతున్న వైసీపీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: వైసీపీ వారు లాంగ్‌మార్చ్ రూపంలో ప్రజలను మభ్య పెట్టే కార్యక్రమం మరోసారి జరుగుతుం దని వైసీపీ వక్ఫ్‌బోర్డు సవరణకు విరుద్ధమని ప్రజలకు వెన్నుపోటు మాటలతో ప్రజలను మభ్యపెడుతోందని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్‌పీర్ అన్నారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం లకు మద్దతు అంటూ వెన్నుపోటు పొడిచే పార్టీగా ఆయన వైసీపీని చిత్రీకరించారు. షర్మిలా రెడ్డి హౌస్ అరెస్టు గురించి అభివృద్ధి పైన పరిశీలించడానికి ఆ ప్రాంతానికి వెళుతుంటే ప్రభుత్వానికి పోలీసులకు జరిగే అన్యాయమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సచ్చు రాజకీయం.. సచ్చినోళ్లతో సమానం..

- కనీసం జగన్ అపాయింట్మెంట్ పొందలేని వారికి రాజకీయం ఎందుకు
- జగన్ విధానాలు నచ్చకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడే
- అధికార కాంగ్రెస్ పార్టీలో ఉండి జగన్‌కు అండగా నిలబడడం వాస్తవం కాదా
- నియోజకవర్గ అభివృద్ధి ఓర్వలేకే వైసిపి విమర్శలు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు: అధికారంలో ఉండి కూడా సచ్చు రాజకీయం చేయడం అంటే సచ్చినోళ్లతో సమానమని ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉద్దేశించి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి ఘాటుగా స్పందించారు. బుధవారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రోడ్ల నిర్మాణం పనులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు భారతదేశంలోని ప్రతి పౌరుడు దేశం కోసం ఒక్క రూ.1 సహాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిలకు కనీసం జగన్మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ కూడా పొందలేరని అలాంటివారు రాజకీయం చేయడం ఎందుకని, అలాంటి వారు నన్ను విమర్శించడం ఏంటి అని ప్రశ్నించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి వచ్చానని తెలిపారు. ప్రస్తుతం తాను గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉన్న నాయకత్వంతో నేరుగా కూర్చుని వారితో చర్చించి నియోజకవర్గానికి నిధులు విడుదల చేయిస్తూ ఉన్నానని చెప్పారు. 2009లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఎమ్మెల్యేగా ఉండి కూడా తాను జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడింది వాస్తవం కాదా అన్నారు. 2014లో వైయస్ జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నియోజకవర్గ అభివృద్ధిని ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పిస్తుందన్నారు. గత ప్రభుత్వం లాగా కూటమి ప్రభుత్వం ప్రజల సొమ్మును దోపిడి చెయ్యడం లేదన్నారు. ప్రతిపక్ష పార్టీలు విమర్శల పై ఒక కమిటీ వేసినట్లైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తాను కోరినట్లు తెలిపారు. ఆ కమిటీ నివేదికలో తాను దోషి అని తేలితే జమ్మలమడుగు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యాత్ నాగేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ బాబా శివలింగారెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్‌లైన్ల మార్పుకు రంగం సిద్ధం

ఎమ్మెల్యే సహకారంతో పనులకు ప్రత్యేక టెండర్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలో పలు చోట్ల నివాస గృహాలపై ప్రమాద కరంగా ఉన్న విద్యుత్ లైన్ల మార్పుకు రంగం సిద్దమైంది. ఈ మేరకు ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి పాల్గొన్న సభలో ఏపీఎస్‌పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్‌కుమార్ ప్రకటించారు. విద్యుత్‌లైన్ల మార్పుకు సంబంధించి ఈ నెల 17వ తేదీన ప్రత్యేక టెండర్ల ప్రక్రియ పూర్తి అవుతుందని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి చొరవతో నిధుల కేటాయింపు జరిగిందని ఆయన వివరించారు. ప్రజల నుండి నిత్యం అందిన ఫిర్యాదుల మేరకు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి స్పందించి విద్యుత్ లైన్ల మార్పు పనులకు మార్గం సుగుమం చేశారని కిరణ్‌కుమార్ వివరించారు. టెండరు ప్రక్రియ పూర్తి కాగానే విద్యుత్ స్థంభాల ఎత్తు పెంచడం, విద్యుత్ లైన్లను మార్చడం వంటి పనులు చేపట్టడం జరుగుతుందని కిరణ్‌కుమార్ ప్రకటించగానే ప్రజలు పెద్ద ఎత్తున తమ హర్షాన్ని వ్యక్తం చేయడం గమనార్హం. ఎమ్మెల్యే ఆదేశాలు, సూచనల మేరకు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్య పరిష్కరించేందుకు ఎల్లవేళలా తాను భూపేష్ చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

మే డే ఉత్సవాలను జయప్రదం చేయండి

మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎస్.రెడ్డీ సాహెబ్ పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె: మే డే ఉత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎస్.రెడ్డి సాహెబ్ పిలుపు నిచ్చారు. బుధవారం మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు జె.శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీ ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడారు. కార్మిక హక్కుల సాధన కోసం ఎర్ర జెండా పోరాటాన్ని గుర్తు చేసుకునే రోజు మే డే అన్నారు. గురువారం మదనపల్లె పట్టణం కొమటివానిచెరువు పక్కన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద జరగబోయే ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అనుబంధంగా పని చేసే కార్మికులు ప్రతి గ్రామ నుండి హాజరై జెండాలను ఎగురవేసి పండగ వాతావరణాన్ని సృష్టించాలని, కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మే డే కార్యక్రమానికి స్దానిక ఎమ్మెల్యే, లేబర్ ఆఫీసర్, సబ్ కలెక్టర్, తహశీల్దారు ఇతర ఉన్నతాధికారులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి ప్రారంభమయ్యే మే డే ఉత్సావాలకు ప్రతిఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

సజావుగా మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం చైర్‌పర్సన్ మార్పూరి మేరీ అధ్యక్షతన సజావుగా జరిగింది. ఎమ్మెల్యే పుత్రా చైతన్యరెడ్డి సహకారంతో పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఇందుకు పట్టణ కౌన్సిలర్లతో పాటు పట్టణ ప్రజలు తమవంతు సహకరించడం సంతోషకరమన్నారు. కమీషనర్ పగడాల జగన్నాధ్ ఆస్తి పన్ను బకాయి వసూళ్ల అంశంలో కౌన్సిలర్లు సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలకు ఆమోదం లభించింది.

ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిబంధనలు పాటించాలని రాయచోటి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ విశ్వనాథరెడ్డి వాహనదారులను కోరారు. బుధవారం రాయచోటిలో ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఎడమ వైపుకు ఉన్న దారిలో వాహనాలను నిలుపరాదు అన్నారు. స్టాప్ లైన్ దాటి వాహనాలను నిలుపరాదని, ఎర్ర లైట్ వెలుగుతూ ఉన్నప్పుడు సిగ్నల్ జంప్ చేయకూడదని అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ 2023-27 ద్వారా ఎస్సి, ఎస్టీ కేటగిరీకి సంబంధించి 19 ట్రాన్స్పోర్ట్ వాహనాల ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ 1.93 కోట్ల రాయితీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలుపగా ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసమూర్తి, మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సురేష్, ఐపిహోలీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జనార్దన్,డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ శ్రీకాంత్ నాయక్,డిక్కీ కోఆర్డినేటర్ శివ శంకర్, ఏపీఐఐసీ ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు,డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి:సిఐ

విశాలాంధ్ర - బద్వేలు : వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని రూరల్ సీఐ నాగభూషణ్ అన్నారు. గోపవరం మండలం లోని పిపి కుంట వద్ద బుధవారం వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఒకరి తప్పిదం వల్ల ఎదుటివాహన వ్యక్తులు కూడా బలైపోతున్నారన్నారు. ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ నిబంధన లను పాటించని వారికి అపరాధ రుసుము విధించామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘటం కుండకు, గంగమ్మ తల్లి ప్రతిమకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పూజలందుకుంటున్న గంగమ్మ తల్లికి బుధవారం సాయంత్రం తెలుగుదేశంపార్టీ ప్రముఖ నాయకులు పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు నివాసంలో విశ్వేశ్వరనాయుడు, సతీమణి షర్మిళ భక్తిశ్రద్దలతో ఘటం కుండకు,గంగమ్మ తల్లి ప్రతిమకు బంగారు ఆభరణాలు వేసి పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.గంగమ్మ తల్లి భక్తులకు ప్రత్యేక దర్శనం ఇచ్చింది. అనంతరం ప్రధాన ద్వారం వద్ద అమ్మవారి దున్నపోతుకు విశ్వేశ్వరనాయుడు, సతీమణి షర్మిళ రాగి చెంబుతో స్నానం చేసి పశుపు, కుంకుమ తో పూజించి పూలమాలవేసి భక్తిని చాటుకున్నారు. డప్పుల వాయిద్య కళాకారుల బృందం సందడి చేసింది.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నివాసం వద్దకు వచ్చిన భక్తులకు మాచినేని విశ్వేశ్వరనాయుడు నమస్కరించి ఆహ్వానం పలికారు.నివాసం వద్ద పండుగ వాతావరణం ఏర్పడింది.గంగమ్మ జాతర నిర్వహణ కమిటీ సభ్యులు ఉంగరాల సభాపతి, శోడిశెట్టి భాస్కర్, చెన్నంశెట్టి బాలయ్య, పంద్రా సుబ్రమణ్యం (పెద్దోడు), రాంబాబు,పోతురాజు నవీన్ కుమార్, నార్జాల హేమరాజ్, పోతురాజు సుమంత్ కుమార్,జీవన్ కుమార్, తెలుగుదేశంపార్టీ నాయకులు మద్దిన కిరణ్ నాయుడు, మల్లి ఖార్జున నాయుడు, సుబ్బరాఘవులు నాయుడు,గిరినాయుడు, తులసి వెంకటే శ్వర్లు, తేనేపల్లి చిన్న, విశ్వేశ్వరనాయుడు ఆఫీస్ స్టాఫ్ తదితరులు పాల్గొని విలువైన సేవలు అందించారు.

పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం :ఎంపిడివో

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు గోపవరం మండలాలకు చెందిన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో రామనాథరెడ్డి బుధవారంతెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపవరం మండలంలో 25 83 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. సచివాలయ ఉద్యోగులకు బుధవారం నగదు విత్ డ్రా చేసి ఇవ్వడం జరిగిందని గురువారం ఉదయం నుండే పించన్దారుల ఇంటి వద్దనే సచివాలయ ఉద్యోగులు పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

రాయితీని వినియోగించుకున్న నగర ప్రజలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు ఏప్రిల్ నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినియోగదారులకు ఇచ్చిన ఐదు శాతం రాయితీని కడప నగర ప్రజలు ఉపయోగించుకున్నారు. 30వ తేదీ నెలాఖరు ఒక్కరోజు మూడు కోట్లు రూపాయలు ప్రజలు పన్నులు కట్టేశారు. ఈ విషయంపై నగరపాలక సంస్థ ఆర్ ఓ లు కన్నయ్య, భాస్కర్ గౌడ్, లను వివరణ కోరగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఇంటి పన్ను ఖాళీ స్థలం పన్ను లకు సంబంధించి ఐదు శాతం రాయితీని ప్రభుత్వం ప్రజలకు అవకాశం ఇచ్చిందని ఇందులో ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఈ నెలలో మొత్తం దాదాపు 21 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు వారు తెలిపారు. సకాలంలో ప్రజలు పన్నులు చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని వెలిగల్లు గ్రామంలో జమియా మస్జీద్ నందు బుధవారం రెడ్స్ సంస్థ సిఎస్ డబ్ల్యూ భారతమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మత పెద్దలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చెయ్యకూడదని, అలా చెయ్యడం వలన బాలికలు ఆరోగ్య సమస్యలతో పాటు చాలా విధాలుగా నష్ట పోతారన్నారు. బాల్య వివాహం చేస్తే తల్లి తండ్రులపైన మరియు బంధువులపైన కేసులు నమోదుచేసి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, ఒక లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మీ చుట్టు ప్రక్కల ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి తెలియజేయాలనీ తెలిపారు. బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు.

షర్మిళా రెడ్డిని గృహనిర్బంధం చేయడం దారుణం

విశాలాంధ్ర -మైదుకూరు : చాపాటి రామ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ని హౌస్ అరెస్ట్ చేశారు. ఉద్దండరాయుని పాలెంలో ఈరోజు షర్మిల రెడ్డి పర్యటించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే పీసీసీ అధ్యక్షురాలి నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. 2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్దండరాయుని పాలెం వద్ద తట్టెడు మట్టి చెంబు నీళ్లు మనకు ఇచ్చి శంకుస్థాపన చేశారు. మళ్లీ శంకుస్థాపన చేయుటకు రానున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో పర్యటించాలని షర్మిల రెడ్డి నిర్ణయించగా అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఇటువంటి అప్రజాస్వామిక చర్యలు ప్రజాస్వామిక దేశంలో చెల్లవని అమరావతి రాజధాని లో అసలు ఏం జరుగుతుందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు, ప్రతిపక్షాలకు ఎంతైనా అవసరం ఉందని కావున ఇటువంటి గృహనిర్బంధాలను కలుగజేసి ప్రజలను అయోమయంలోకి ప్రభుత్వాలు నెట్టివేస్తున్నాయి అని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ప్రజల వైపు పోరాటం చేస్తుందని ఇటువంటి చర్యలు సరికావని తెలియజేశారు.

మిట్స్‌లో జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియం జిమాక్స్ -2కే25

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము వారు జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియం జిమాక్స్ -2కే25 కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన భారత మాజీ రాష్ట్రపతులు అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మరియు వీ.వీ గిరి యొక్క మనువడు అయిన డాక్టర్ జి.సుబ్రమణ్యం శర్మ, చైర్మన్ అండ్ ఎం.డి, సుధీక్ష గ్రూప్ అఫ్ కంపెనీస్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని,ఆ లక్ష్యాన్ని సాధించడానికి కృషిచేయాలని అన్నారు. ఇంజినీరింగ్ విద్యలో నాణ్యత పెంపు కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకొని ప్రాక్టికల్ లెర్నింగ్, ఇంటర్న్‌షిప్‌లు, మరియు పరిశోధనలపై ప్రాధాన్యం పెంచుతున్నాయి. కళాశాల లోని పచ్చదనం చూసి ప్రకృతి మధ్య ఉన్న విద్యా వాతావరణం విద్యార్థులలో ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది అని, కళాశాల కరెస్పాండెంట్ విజయ భాస్కర్ చౌదరి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ నిత్య తదితరులు పాల్గొన్నారు.

రూ.40లక్షలతో వాహనం కొనుగోలు

ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి చొరవతో నిధులు మంజూరు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక అధికారులు వీధిదీపాల మరమ్మత్తు పనులకు అవసరమైన వాహనాన్ని రూ.40లక్షలు వెచ్చించి సమకూర్చుకున్నారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) ద్వారా ఈ నిధులు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి చొరవతో మంజూరయ్యాయి. ఇప్పటి వరకు వాహనం అందుబాటులో లేని కారణంగా వీధి దీపాల మరమ్మత్తు పనులకు నిచ్చెన వినియోగించేవారు. కొన్ని చోట్ల నిచ్చెన ఎత్తుకు మించి స్థంభాలు ఉండడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. అయితే వాహనం సమకూర్చుకోవడంతో మరమ్మత్తు పనులు సులభతరం కానున్నాయి.

విగ్రహ ప్రతిష్టలో మంత్రి సతీమణి

విశాలాంధ్ర-సంబేపల్లె: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ బుధవారం దుద్యాల గ్రామంలో వెలసిన కొత్తపు రమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతలు మూడు రోజులుగా పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. ప్రజలందరిలో భక్తి భావం పెంపొందాలన్నారు. అమ్మవారి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం ద్వారా చలివేంద్రం

విశాలాంధ్ర - బద్వేలు : చలివేంద్రం ఏర్పాటు చేయడం పుణ్య కార్యక్రమం అని హర్షణీయమైన విషయమని కమిషనర్ నరసింహారెడ్డి అన్నారు.రెడ్డి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో సిద్ధవటం రోడ్డు లోని వైయస్సార్ విగ్రహం వద్ద కీ.శే.పెద్దిరెడ్డి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి భర్త పెద్దిరెడ్డి నర్సారెడ్డి సహకారంతో చలివేంద్రం ను ప్రారంభించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఇంకా ఎవరైనా ఇటువంటి కార్యక్రమాన్ని చేయదలిస్తే స్థలం కూడా ఏర్పాటు చేస్తామన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి బ్యాంకు చైర్మన్ ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంసూరు సూర్యనారాయణ రెడ్డి , బిజీవేముల వీరారెడ్డి కళాశాల ఏవో మన్యం సుధాకర్ రెడ్డి,రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి,ఉప కోశాధికారి కత్తెరపల్లి శ్రీనివాస్ రెడ్డి, మలుపు దినపత్రిక ఎండి మద్దల రఘురామిరెడ్డి విచ్చేసి వారి చేతులు మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షులు గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి,గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి,జమ్మన వేణుగోపాల్ రెడ్డి,కత్తెరపల్లి శ్రీనివాసులు రెడ్డి, అరవ శ్రీనివాసులురెడ్డి,అక్కి రమణారెడ్డి, బోవిల్ల రామకృష్ణారెడ్డి,రామ్మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి ,రాజారెడ్డి, రామచంద్రారెడ్డి రెడ్డి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ అమెనిటీస్ సెక్రటరీలతో సమీక్షా సమావేశం

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం శానిటేషన్ సెక్రెటరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎక్కడ కూడా వాటర్, లైటింగ్ మరియు పారిశుధ్యం వంటి విషయాల లో ఎక్కడ కూడా గ్యాప్స్ లేకుండా చూడాలన్నారు. సెక్రెటరీ లు సచివాలయాల పరిధిలో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంకు మునిసిపల్ కమీషనర్ తో పాటు అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ శానిటేషన్ సిబ్బంది సెక్రటరీలు పాల్గొన్నారు.

మహిళల స్వయం ఉపాధికి ప్రాధాన్యత

మహిళలకు కుట్టుపై శిక్షణ -ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

మొదటి విడతలో 280 మందికి అవకాశం -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆది

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మహిళల స్వయం ఉపాధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఈ క్రమంలో తాజాగా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడం జరుగు తోందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో రెండు శిక్షణా కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔత్సాహికులను ఈ దిశగా ప్రోత్సహించి కుట్టు మిషన్లను ప్రభుత్వం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. శిక్షకులకు ప్రభుత్వం అందించే రూ.12వేలతో పాటు దేవగుడి శంకర్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి ట్రస్టు ద్వారా మరో 3వేలు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకటించారు. మహిళలు గ్రూపుగా ఏర్పడి పీఎంఈజీపీ పథకం నుండి బ్యాంకుల ద్వారా రూ.10లక్షల వరకు రుణం పొందే వెసులుబాటు కలుగుతుందని ప్రభుత్వ విప్ వివరించారు. ఇందులో రూ.3.50లక్షలు సబ్సిడీ లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఏపీ రాజధాని అమరావతిలో తెలంగాణా రాజధాని హైదారాబాద్ కంటే మెరుగైన సౌకర్యాలు సాధ్యమవుతాయని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కల్పించబోతున్నారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. సూపర్‌సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేసిన పిదపనే ప్రజలను ఓట్లు అడుగుతామని ఆది తేల్చిచెప్పారు. భూపేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మరో ముందడుగు వేసి బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఈ అవకాశం కల్పించిందని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. టైలరింగ్ కేంద్రాల జిల్లా ఇన్‌చార్జి కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 25 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఒక్క జమ్మలమడుగు నియోజకవర్గంలోనే 5కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అంతకుముందు ఎమ్మెల్యే మహిళలకు పలు ప్రశ్నలు సంధించి వారి నుండి సంతృప్తికర సమాధానాలు ఆలకించారు. ఈ కార్యక్రమంలో కూటమి మండల పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ ఆర్.నాగరాజు, బీజేపీ మండల బాధ్యులు ఎం.జగన్‌మోహన్‌రెడ్డి, టీడీపీ మండల, పట్టణ బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, ఎస్.సంజీవరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శేషఫణితో పాటు మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో అవగాహన పెరగాలి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్ఎన్ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సహకారంతో అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న స్వచంద సమస్థలతో 2024-2025లో చేసిన పనిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.శైలజా, జిల్లా లేప్రసి, ఎయిడ్స్, టిబి అధికారి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎయిడ్స్ పై అవగాహన పేరగాలని, ప్రభుత్వ, ప్రభుత్వేతర అధికారుల సమన్వయంతో పనిచేయాలని, మీ లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని, లేకపోతే శాఖా పరమైన చర్యలు ఉంటాయని సూచించారు. ఎఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ రూపొందించి హెచ్ఐవి బాధితులకు ఉచితంగా మందులు సిడి4, వైరల్ లోడ్, పరీక్షల ఆవశ్యకతను వివ రిస్తూ, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రాజెక్ట్ డైరెక్టర్స్, మేనేజర్స్, క్షేత్ర సిబ్బంది, జిల్లా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

వివాహ వేడుకల్లో రితీష్ రెడ్డి, మంచూరు

విశాలాంధ్ర- అట్లూరు: మండలం లోని కోనరాజుపల్లె గ్రామ నివాసి అయిన శ్రీకాళహస్తి లక్ష్మీదేవి భాస్కర్ రెడ్డి దంపతుల కుమారుడు వెంకట సుబ్బారెడ్డి, ఈశ్వరమ్మ ల వివాహ మహోత్సవ వేడుక కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి, కడప జిల్లాడీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, కూటమి బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండలం క్రియాశీల నాయకులు ఆరవ శ్రీనివాసులురెడ్డి, మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య, బోవిల్ల అబ్బిరెడ్డి గారి నరసింహారెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, పాల చెంచు రెడ్డి భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాన్ని సర్వాంగ సుందరంగా

నిర్మించడం అభినందనీయం

విశాలాంధ్ర-సంబేపల్లె:

కొత్తపురమ్మ తల్లి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించ జేయడం అభినందనీయమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. సంబేపల్లె మండలం దుద్యాల గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ సాధు రాజగోపాల్ రెడ్డి దాతలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి అత్యంత వైభవోపేతంగా కొత్తపురమ్మ ఆలయ పునః ప్రారంభ పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం జరిగిన పూజలలో రాయలసీమ విద్యాసంస్థల అధినేత కొండారెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, రాయలసీమ విద్యాసంస్థల డైరెక్టర్ ఆనందరెడ్డి, లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల అందచేసి దుస్సాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి వైఎస్ఆర్ సిపి మండల నాయ కుడు మదన్ మోహన్ రెడ్డి, ఎంపిటీసీ లు మీసాల భాగ్యమ్మ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ దండు నాగభూషన్ రెడ్డి, చిదంబర రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సమ్మర్ కోచింగ్ క్యాంప్ లు ప్రారంభం

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె మండలం, సిటీయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మే 1 వ తేదీ నుండి 31 వరకు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ, జినరాజదాస హాకీ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ హాకీ, బాస్కెట్ బాల్ కోచింగ్ క్యాంప్ నిర్వహి స్తున్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 8 నుండి 14 ఏళ్ల వయసుగల వారు అర్హులు అని, క్యాంప్ కు వచ్చేవారు ఆధార్, ఫోటో తమ వెంట తీసురావాలని వ్యాయామ ఉపాద్యాయులు నాగరాజు, నరేష్ బాబు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుండి 8.30 వరకు, సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 7032140712 9885055402ను సంప్రదిం చాలన్నారు.

ఉచిత ఫుట్‌బాల్ కోచింగ్

ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ అన్నమయ్య, సాప్ సంయుక్త ఆధ్వర్యంలో మదనపల్లె జడ్పీ హైస్కూల్ నందు మే 1 నుంచి 31 వ తేదీ వరకు ఉచిత ఫుట్‌బాల్ శిక్షణ ఇస్తున్నట్లు క్యాంపు ఇన్చార్జ్ మహేంద్ర నాయక్ తెలిపారు. అనుభవగ్నులైన, క్వాలిఫైడ్ కోచ్ ల అద్వర్యంలో ఉచిత సమ్మర్ ఫుట్‌బాల్ క్యాంప్ జాగుతుందని ఆసక్తి గల క్రీడా కారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మదనపల్లె జడ్పీ హైస్కూల్, మిషన్ కాంపౌండ్, ఆరోగ్యవరం, పీలేరు లో ఈ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు జిల్లా అసోసియేషన్ సెక్రటరీ మురళీధర్ తెలియజేశారు

హజ్ యాత్రకు వెళ్లే వారి సౌకర్యాల కల్పనకు పెద్దపీట

హజ్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించిన మదనపల్లె టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్

విశాలాంధ్ర-మదనపల్లె: ఏపీ నుంచి హజ్ వెళ్ళే యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ముఖ్యంగా రాయలసీమ వాసులకు బెంగుళూరు, హైదరాబాదు విమానాశ్రయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ ప్రకటించారు. రాష్ట్ర హజ్ కమిటీ సభ్యునిగా పఠాన్ ఖాదర్ ఖాన్ బుధవారం హజ్ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహమ్మద్, కేంద్ర హజ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ పవిత్రమైన హజ్ యాత్రకు సంబంధించి రాష్ట్ర హజ్ కమిటీ సభ్యునిగా తనను నియమించిన సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫారూక్, ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు చెప్పుకున్నారు. హజ్ యాత్రకు వెళ్లే వారికి నోడల్ అధికారులను నియమించడం, స్పష్టమైన పికప్, డ్రాప్-ఆఫ్ పాయింట్లను ఏర్పాటు చేయడం, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులైన యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సహాయ సేవలు ఏర్పాట్లు పకడ్బందీగా చేయడానికి కృషి చేస్తామని ప్రకటించారు. పురుషులు, మహిళల కోసం వేర్వేరు వసతి కేంద్రాలు, నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజన వసతి, తాగునీటి సదుపాయాల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని వాగ్దానం చేశారు. విమానాశ్రయ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడానికి ఏపీ నుంచి 1630 మంది హజ్ యాత్రకు ఈ ఏడాది వివిధ దశల్లో హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి బయలుదేరుతున్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపట్టి వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆదిత్య లో వ్యక్తిత్వ వికాసం పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం ఆదిత్య ఇంజనీ రింగ్ కళాశాల మదనపల్లి, కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ ఎన్ ఎస్ రెడ్డి, కౌటిల్య కోచింగ్ సెంటర్ తిరుపతి. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కమ్యూనికేషన్ నైపుణ్యాలు మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసం కూడా ప్రతి విద్యార్థి జీవన ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూ కెరియర్ అభివృద్ధిలో కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాధాన్యత ఎంతో ఉన్నదో స్పష్టంగా వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె సతీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ అభ్యుదయాన్ని సాధించాలంటే తరచూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనడం అవసరమన్నారు. హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగ్యపతి డాక్టర్ టిఅమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగు తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్, కే ఈశ్వర్ రెడ్డి, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి వై అరుణ్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విజిలెన్స్ స్క్వాడ్ అక్రమ మైనింగ్ తనిఖీ

విశాలాంధ్ర – మైదుకూరు : రీజినల్ విజిలెన్స్ స్క్వాడ్ వారు అసిస్టెంట్ జియాలజిస్ట్ కృష్ణ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం వారు(మైన్స్ డిపార్ట్మెంట్) గడ్డమాయపల్లె సర్వే నెంబర్ 83 లో ప్రభుత్వ భూమి కొండ లో జరిగిన అక్రమ మైనింగ్ గురించి బుధవారం ఆ ప్రాంతం తనిఖీ చేసారు. దాదాపు 3 గంటలు సేపు పూర్తిగా అక్రమంగా తవ్విన ప్రతి చోట కొలతలు తీసుకున్నారు.ఈ అక్రమ మైనింగ్ గురించి పూర్తిగా కలెక్టర్ కి రిపోర్ట్ ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.ఈ నెల 23 వ తేదీన ఇదే ప్రాంతానికి వచ్చిన ఈ విజిలెన్స్ స్క్వాడ్ వారు అక్రమ మైనింగ్ చేస్తున్న ప్రాంతం లో దొరికిన జేసీబీ ని 2 రోజుల్లో సీజ్ చేసి పెనాల్టీ వేస్తాం అని జేసీబీ తాళాలు తీసుకెళ్లిపోయారు.ఇప్పుడు ఆ జేసీబీ మాయం ఐపోఇంది. ఎలాంటి పెనాల్టీ మరియు సీజ్ చేయలేదు.ఆ జేసీబీ గురించి అడుగగా ఇద్దరు అధికారులు ఒకరి మీదికి ఒకరు చెప్పుకుంటున్నారు.

గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు

విశాలాంధ్ర-కడప క్రైం : చింతకొమ్మదిన్నె స్థానిక శాఖా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు నిర్వహిం చదమైనది, ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రిసోర్స్ పర్సన్(సబ ఫర్నాజ్)చే స్పోకెన్ ఇంగ్లిష్ చెప్పించడం జరిగినది అని గ్రంథాలయ అధికారి ఇబ్రహీం అన్నారు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సమ్మర్ క్యాంపులో భాగంగా గ్రంథాలయాలను ఉపయోగించు కోవాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమం లో విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రంథాలయాధికారి పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీఅశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పేర్కొ న్నారు. బుధవారం నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఏప్రిల్ నెలాఖ రున పదవీ విరమణ పొందిన ఎం.పర్వీన్, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్-155 (చిన్నచౌకు పి.ఎస్), ఎస్. జయశంకర్, ఏ.ఎస్.ఐ ఎస్.శ్రీనివాసులు, ఎస్.ఐలను జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్, ఎ.ఆర్ డి.ఎస్పీ కె. శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఆర్.ఐ వీరేష్, శివరాముడు, డిపివో ఏ.ఓ జ్యోతి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : మండలంలోని మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాల యాల పరిధిలో 14 సచివాలయంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు –వివిధరకాల పింఛన్ సొమ్మును 4876మందికి సచివాలయం ఉద్యోగులు పంపిణీ చేయనున్నట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో, వీర కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మేధాశక్తిని పెంచేందుకే గ్రంథాలయాలు

విశాలాంధ్ర –అట్లూరు: అట్లూరు శాఖ గ్రంథాలయం నందు బుధవారం సమ్మర్ క్యాంప్ లో 27 మంది విద్యార్థులు పాల్గొని పుస్తక పఠనం, వేమన పద్యాలు విద్యార్థుల చేత కంఠస్థం చేయడమైనదని అట్లూరు గ్రంథాల అధికారి సుధాకర్ తెలిపారు.అలాగే భగవద్గీత శ్లోకాలు పలికించడం వల్ల మేధాశక్తిని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. అనంతరం డాన్స్ మరియు ఆటలు ఆడించడం జరిగింది.

వైయస్ షర్మిల హౌస్ అరెస్టును ఖండించిన విజయజ్యోతి

విశాలాంధ్ర – జమ్మలమడుగు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని అక్రమంగా పోలీసులు జులుం చేసి హౌస్ అరెస్టు చేసిన చర్యను కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి తీవ్రంగా ఖండించారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగం శివ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారం కోసం ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ, బిజెపి పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటస్వామి, మండలాధ్యక్షులు రషీద్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ జాతరకు భారీ పోలీస్ బందోబస్తు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు టౌన్ లోని పాత బజారులో మే 1 తారీఖున గురువారం జరిగే గంగమ్మ తల్లి జాతరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే అధ్వర్యంలో ఇద్దరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎనిమిది మంది సబ్ ఇన్స్పెక్టర్ లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హొంగార్డులు తదితరులు మొత్తం 150 మందిని బందోబస్తు ఏర్పాటు చేశామని సిఐ లు కోడూరు పోలీస్ సబ్ డివిజన్ అర్బన్ సిఐ కె హెమసుందర్ రావు, రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు, ఎస్ఐ గొందిపల్లి నవీన్ బాబు పాత్రికేయులకు తెలిపారు.గంగమ్మ జాతర నిర్వహణ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పోలీసులకు సహకరిం చాలని కోరారు. సిఐ ల,ఎస్ఐ ల అధ్వర్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల నిఘా ఏర్పాటు చేశామని రైటర్ పుష్పరాజ్ పాత్రికేయులకు తెలిపారు. అనుమానిత ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన నాయకులు

విశాలాంధ్ర– పోరు మామిళ్ల రూరల్ : బి.కోడూరు మండలం మేకవారిపల్లి గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి పోరుమామిళ్ల పట్టణం రెడ్డి నగర్ 4వవీధిలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకకు బుధవారం బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి, కడప జిల్లాడీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామస్తులతో కూర్చుని కాసేపు పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు దుగ్గిరెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫారం పాండ్ పనులు తనిఖీ

విశాలాంధ్ర – సుండుపల్లె : మండల పరిధిలోని ఈడిగ పల్లె, మాచిరెడ్డి గారిపల్లె గ్రామాలలో నిర్మించిన ఫారం పాండ్, పశువుల నీటి తొట్లు, ఊట కుంట పునరుద్ధరణ పనులను డ్వామా పిడి వెంకటరత్నం బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో భూగర్భ జలాలు తగ్గి బోర్లలో నీరు తక్కువ రావడంతో రైతులు ఇబ్బంది పడకుండా చెట్ల పెంపకానికి ఫారం పాండ్ లు, పశువుల దాహార్తిని తీర్చడానికి నీటి తొట్లు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఐదు ఎకరాల లోపు ఖాళీ భూమి ఉన్న రైతులకు ఉద్యాన శాఖ ద్వారా 24 రకాల ఉద్యాన మొక్కలు పెంచుకొనుటకు అవకాశం కల్పించడం జరిగిందని రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఎండాకాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ పథకం ద్వారా పనులకు వెళ్లే వ్యక్తులు ఉదయం 6 గంటల నుండి 10గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలని ఉపాధి కూలీలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మాలిక్ భాష, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వెలుగు యానిమేటర్ల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం లోని కొంతమంది యానిమేటర్లు కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడే పాతుకుపోయి మేమే రాజులం అనే విధంగా నటిస్తూ వారికి నచ్చిన గ్రూపులకు మాత్రమే లోన్లు రాయిస్తూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని డ్వాక్రా సంఘాల మహిళలు వారి బాధను మా దృష్టికి తీసుకురావడం జరిగింది. కొంతమంది యానిమేటర్లు కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడే పాతుకుపోయి వారికి నచ్చిన విధంగా చేస్తున్నారని గతంలో కూడా పోరుమామిళ్ల మండలం వెలుగు కార్యాలయంలో దాదాపు 40 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసిన గాని ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు.స్థానికేతరులను ఇక్కడ యానిమేటర్లుగా నియమించడం వలన అనేక రకాలుగా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి పోరుమామిళ్ల మండలం యానిమేటర్ల పై పూర్తి విచారణ జరిపించి ఇక్కడే పాతుకుపోయిన పాతవారిని తొలగించి పక్క మండలాల వారిని నియమించి డ్వాక్రా సంఘాల అభివృద్ధికి జిల్లా జిల్లా అధికారులు తగు న్యాయం చేయగలరని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు సమావేశంలో తెలియజేశారు. ప్రభుత్వ వెంటనే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన ర్యాలీలు రాస్తారోకోలు చేసి మహిళలకు న్యాయం చేస్తామన్నారు.

బ్యాల వివాహాలు జరగకుండా అధికారులు పనిచేయాలి:ఎంపిడివో

విశాలాంధ్ర- వేముల : వేముల మండలం స్థానిక మండల ప్రజా పరిషత్ సభాభవన్ నందు కిశోరి వికాసం మండల స్థాయి కన్వర్జెన్సీ సమావేశం మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి లోకేష్ కుమార్ అధ్యక్షత న నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణ.. మనందరి బాధ్యత

- రాజంపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర-రాజంపేట: పర్యావరణ పరిరక్షణ.. మన అందరి బాధ్యత అని రాజంపేట మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు అన్నారు. బుధవారం విశాలాంధ్ర దినపత్రికలో పేరుకే.. ప్లాస్టిక్ నిర్మూలన, రాజంపేటలో విజృంభిస్తున్న ప్లాస్టిక్ భూతం అనే కథనం వెలుబడింది. ఈ కథనానికి స్పందించి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిడిఎంఎ వడ్డేశ్వరం ఆదేశాల మేరకు ప్లాస్టిక్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం రాజంపేట నగరంలో సింగిల్ యూస్ ప్లా స్టిక్ మీద కొలిమి స్ట్రేట్ సచివాలయ శాని టేషన్ సెక్రటరీ బి.హర్షవర్ధన్, కమ్యూనిటీ సెక్రటరీ ప్రహల్లాద, అడ్మిన్ సెక్రటరీ కృష్ణ, సిబ్బంది ద్వారా కొలిమి వీధి పరిధిలో ఉన్న టువంటి హొటళ్లకు, బేకరీ షాపులకు, తో పుడు బండ్ల ద్వారా ఫ్రూట్స్ అమ్ముకునే టువంటి వ్యక్తులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను క్లుప్తంగా తెలియజేశారు. కమిషనర్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ మీద జనాలలో పర్యావరణం గురించి అవగాహన తెప్పిస్తూ, పర్యావరణానికి హాని కలిగించని జ్యూట్ బ్యాగులను వాడాలని పట్టణ ప్రజలకు సూచించారు. ప్రజల కూడా ప్లాస్టిక్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.

కదిలించిన కథనం

నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి

విశాలాంధ్ర-సుండుపల్లె: వీరబల్లి నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలో రైతులతో ముఖాముఖి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో 30 మండలాలు ఉన్నాయని అందులో వీరబల్లె మామిడికి ప్రసిద్ధి చెందిందని అయితే గత నాలుగు సంవత్సరాలుగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో వీరబల్లి బంగినపల్లె మామిడి పళ్ళకు మంచి గిరాకీ ఉండేదని క్రమంగా మామిడి రైతులకు దిగుబడి తగ్గి మార్కెట్లో గిట్టుబాటు ధర లేక దళారులను నమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్నారని దానికి తోడు అకాల వర్షానికి మామిడి రైతులు కుదేలు అవుతున్నారని దీనికి ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి వారిని ఆదుకోవాలని ఇన్పుట్ సబ్సిడీతోపాటు ఇన్సూరెన్స్ అందించాలని బ్యాంకు లోన్లకు రెన్యువల్ టైం దగ్గర పడుతుండడంతో వడ్డీ లేకుండా రెన్యువల్ చేసేలా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు అలాగే కౌలు రైతులకు ఈ వెసులుబాటు వర్తింపచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాథ నాయుడు శేఖరు రవణమ్మ మల్లమ్మ కొంతమంది రైతులు పాల్గొనడం జరిగింది.

హెడ్ కానిస్టేబుల్‌కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన టి.సుండుపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, 1639 పూల లక్ష్మీనరసయ్యకి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి ఎస్పీ ఇజి అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి పదవీ విరమణ పొందిన హెడ్‌కానిస్టేబుల్, పూల లక్ష్మీనరసయ్యను శాలువ, పులమాల వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనరసయ్య పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ యం.శ్రీనివాసులు, ఏఏఓ జె.త్రినాథ సత్యం, ఆర్ఐలు విజె రామక్రిష్ణ, యం.పెద్దయ్య, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్పిరిట్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-కడప: స్పిరిట్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఉపసంచాలకులు ఎంసీ రవీంద్ర పేర్కొన్నారు. కడప రిమ్స్ రోడ్డులోని స్పిరిట్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో వివిధ కంపెనీలకు సంబంధించి 10వ తరగతి, డిగ్రీ చదివిన విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు మే నెల 3వ తేదీ శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1వరకు ప్రాంగణ ఎంపీలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు 10తరగతి నుండి డిగ్రీ చదివిన విద్యార్థిని విద్యార్థులు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రాంగణ ఎంపికలకు హాజరు కావాలని పేర్కొన్నారు. కడప కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియాలోని ఛానల్ ప్లే లిమిటెడ్ కంపెనీ వారు అసెంబ్లీ లైన్ ఆపరేటర్ ఉద్యోగాలు వివిధ హోదాలకు సంబంధించిన ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రాంగణ ఎంపికలు హాజరయ్యే వారు పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకొని 18సంవత్సరాల నుంచి 31సంవత్సరాల వయసు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. ఈ ఎంపికలకు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు లేవన్నారు. ఈ ఎంపికలకు హాజరయ్యే వారు బయోడేటా, అర్హత పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలను (9885250955, 9550303077) కాల్ చేసి తెలుసుకోవాలన్నారు.

రేషన్ కార్డు ఈకేవైసీ నిరంతర ప్రక్రియగా మార్చాలి: వైసిపి

విశాలాంధ్ర-పులివెందుల: రేషన్ కార్డు ఈ కేవైసీ నిరంతర ప్రక్రియగా మార్చాలని వైసిపి పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లె కిశోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిర్ణయం వలన ప్రజలకు లేని పోని కష్టాలను ఎదుర్కొం టున్నారన్నారు. కేవలం 65 శాతం ప్రజలు మాత్రమే మున్సిపాలిటీ పరిధిలో ఈకేవైసీ నమోదు చేసుకున్నారని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ నెల 30వ తేదీలోగా ఈకేవైసీ చేయిం చుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. అయితే రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి అని లేదంటే రేషన్‌తో పాటు ప్రభుత్వ పథకాలు నిలిచిపోయే అవకాశం ఉందనే కూటమి ప్రభుత్వ నిర్ణయం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోం దని తెలిపారు. ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లినవారు, ఇతర ప్రాంతాలలో చదువుకుంటున్న పిల్లలు పరీక్షల సమయంలో సొంత ప్రాంతా లకు రావాలంటే ఇబ్బందిగా ఉందని పిల్లల తల్లి తండ్రులు వలసదా రులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణ యమైనా ప్రజల కు మేలు చేకూర్చేలా ఉం డాలని తెలిపారు. ఇలాంటి అనాలోచిత నిర్ణయాల వలన ప్రజలు రేషన్ కార్డు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభు త్వం ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఈ ప్రక్రియ ను నిరంతర ప్రక్రియగా చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ కార్యాలయంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు గురువారం నుంచి చేపట్టిన సమ్మెను తాత్కాలికంగా విరమించారు. ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారు సమ్మె బాట పట్టారు. రేపటి నుంచి సమ్మెకు సిద్దమయ్యారు. అయితే వారి సమ్మె విషయంలో జోక్యం చేసుకున్న సర్పంచు ఆర్ శీను జోక్యం చేసుకున్నారు. ప్రస్తుతం ఈవో లేనికారణంగా వేతనాలు ఇవ్వలేదని, త్వరలో ఈవో బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని నచ్చచెప్పడంతో వారు ఆ మేరకు సమ్మెను వాయిదా వేశారు. వేతనాలు ఇప్పిస్తానని సర్పంచు హామీనివ్వడంతో వారు తాత్కాలికంగా సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. ముమ్ముందు కూడా వేతనాలు ఇవ్వకపోతే తాము నిరవధిక సమ్మెకు దిగుతామని చెప్పారు.

కడప రిమ్స్ మౌలిక సదుపాయాల కల్పనకు యూసీఐఎల్ విరాళం

- జిల్లా అభివృద్ధిలో భాగంగా రూ.53.67లక్షల చెక్ అందజేత

విశాలాంధ్ర-కడప: యురేనియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) మౌలిక సదుపాయాలు కల్పన, పరికరాల కొనుగోలు కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల కింద రూ.53.67లక్షల విరాళ చెక్కును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి అందజేశారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (యు.సి.ఐ ఎల్) డైరెక్టర్ (టెక్నికల్) మనోజ్ కుమార్, జనరల్ మేనేజర్ (మిల్) సుమన్ సర్కార్ యు.సి.ఐ ఎల్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను కలసి చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు అందజేసిన నిధులతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రిమ్స్‌లో ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్స్, ఓబీజీ గైనిక్, ఇఎన్టి, రేడియాలజీ, అనిస్థిసియా డిపార్ట్మెంట్స్‌లలో పరికరాల కొనుగోలుకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పనలకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. చెక్కు అందజేసిన వారిలో యూసీఐఎల్ సిఎస్ఆర్ ఆఫీసర్ నవీన్ రెడ్డి, జియాలజిస్ట్ సురేంద్ర విజయ్ కుమార్, మేనేజర్ పీకే నాయక్ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- "ప్రజా దర్బార్"లో శాసన సభ్యులు నల్లారి

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వాల్మీకిపురం ప్రజా సమస్యలతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలు కూడా పరిష్కార మార్గం చూపించి కృషి చేస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వాల్మీకిపురం వ్యవసాయ రైతు మార్కెట్ యార్డు కార్యా లయంలో మండల ఉన్నతాధికారులు, కూ టమి కార్యకర్తలతో పాటు ప్రజలతో పాల్గొని "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. ఆయన మాట్లాడుతూ తన దృష్టికి సమస్యలు రాకుండా సమస్యల్ని పరిష్కరించి, పరిష్కార మార్గం చూపించాలని పలు మండల శాఖ ఉన్నతాధికారులను ఆయన సూచించారు. వాల్మీకిపురంతో పాటు పీలేరు నియోజక వర్గంలో ఆరు మండలాల్లో ఉన్న అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహ సీల్దార్లతో చర్చించడం జరిగిందని ఆయన తెలియజేశారు. అలాగే వాల్మీకిపురం పట్ట ణంలోని శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయం, తరిగొండలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల్లో ప్రతి సంవత్సరం ఘనంగా బ్రహ్మోత్సవాలు జరపడానికి తిరుమల తిరు పతి దేవస్థానం చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడుతో సంప్రదించి చర్యలు తీసుకుంటానని ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, మండల శాఖ ఉన్నతాధికారులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఘనంగా శ్రీశ్రీ జయంతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లా కేంద్ర గ్రంథాలయం కడప నందు 3వ రోజు వేసవి శిభిరంలో ఘనంగా విప్లవ, ప్రజా కవి, శ్రీశ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదటగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్. అమీరుద్దీన్ శ్రీశ్రీ చిత్రపటంకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అమీరుద్దీన్ మాట్లాడుతూ మహా కవి శ్రీశ్రీ రచించిన గీతాలను, కవితలను ఇప్పటికీ ప్రజలు గుర్తించుకుంటున్నారన్నారు. బుధవారం రాయల్ రషీద్ అసోసియేషన్ అధ్యక్షులు జనవిజ్ఞాన వేదిక నగర ఉపాధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ 115వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయం నందు ఘనంగా నిర్వహించారు. జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు షామీర్ భాష మాటాడుతూ శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానంలోని కవితలు ఈ సమాజంలోని యువతను నేటికీ చైతన్యం పరుస్తున్నాయన్నారు. అనంతరం విద్యార్థులకు టీచర్ పద్మాలత పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ జిల్లా గ్రంథాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస చారి, లైబ్రెరియన్ రాజ్ కుమార్, సుబ్రహ్మణ్యం, గ్రంథాలయ సిబ్బంది గౌస్ సుబ్బమ్మ, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.